## అడల్ట్స్ ఓన్లీ కథ

వై. రుక్మిణీ దేవి

# ట్రిక్ తరుణి

కాలింగ్‌బెల్ మోత విని కంప్యూటర్ దగ్గరున్న కిశోర్ ''ఎవరబ్బా?'' అనుకుంటూ లేచి వెళ్ళి తలుపు బోల్టు తీసి తెరిచి గుమ్మం ముందు చిరునవ్వుతో నిల్చుని వున్న తరుణిని చూసి నిర్ఘాంతపోయ గాతగా ''ను..వ్వా?'' అన్నాడు.

విభ్రాంతి నిండిని అతని కళ్ళలోకి చూస్తూ ''ఏంటా చూపు? నేనేమైనా బందిపోటుననుకున్నావా?'' నవ్వుతూ అన్నది.

''లోపలికి రా తన్నీ'' అన్నాడతను ద్వారానికి అడ్డు తొలుగుతూ.

''ఊహు..తవరికింకా నా పేరు గుర్తున్నందుకు చాలా చాలా సంతోషం'' లోపలికి అడుగు పెడ్తూ అన్నది.

చిన్నగా నవ్వాడు కిశోర్.

లోపలికి రాగానే తలుపు మూసేసి గడియపెట్టేసింది తరుణి.

పక్కగా నిల్చుని తన చర్యనే గమనిస్తూనే కిశోర్‌తో ''ఏంటీ తలుపు బోల్టు వేయటం ఏదో ఇంద్రజాలమున్నంత ఆసక్తిగా చూస్తున్నావ్'' అన్నది.

''అబ్బే..అదేం లేదు. రా..కూర్చో'' తడబాటును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తూ గోడవారగా వున్న కుర్చీ చూపించాడు.


''నువ్వు ముందు కూర్చోబాబూ. నే వెళ్ళి కాసిని మంచినీళ్ళు తెస్తాను'' చెప్పులు విడిచి కిచెన్‌లోకి వెళ్ళింది తరుణి.

ఆ పిల్ల వెళ్ళిన వైపే చూస్తూ నిలబడే వుండిపోయాడు కిశోర్.

అతని మెదడు నిండా ఒకటే ఆలోచన సుళ్ళు తిరగసాగింది. 'తరుణి యిప్పుడు, యిలా రావటం యేమిటీ?' అని.

తరుణి గ్లాసుతో మంచినీళ్ళు పట్టుకొచ్చి కిశోర్ చేయి పుచ్చుకుని లాక్కొచ్చి కుర్చీలో కూచోబెట్టింది. మంచినీళ్ల గ్లాసు చేతికిచ్చి ''తాగు'' అన్నది.

గ్లాసెడు నీళ్ళూ నాలుగు గుక్కల్లో గటగటా



శృంగార కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన రచన

తాగేశాడు కిశోర్.

''ఏంటీ? ముఖ్యమైన ప్రోగ్రాం ఏదైనా చేస్తున్నావా?'' కంప్యూటర్‌లోకి చూస్తూ అడిగింది.

''అబ్బే అదేం లేదు. ఆఫ్ చేసేయొచ్చుదాన్ని'' అన్నాడు.

టక్కున ఆఫ్ చేసేసింది కంప్యూటర్ని తరుణి.

కంప్యూటర్ ముందున్న కుర్చీ లాగి అతని ముందుకు తిప్పి దాంట్లో కూర్చుంటూ-

''మొహమలా పాలిపోయిందేవిటీ? భోజనం అయిందా?'' అని అడిగింది.

''ఇవేళ శనివారం గదా'' అన్నాడతను చుట్టూ అయోమయంగా చూస్తూ.

''అవును. మర్చేపోయాను. తమరికివాళ ఏకభుక్తం గదా?'' గలగలా నవ్వేసింది.

ఆమెతోపాటు తనూ సన్నగా నవ్వాడు కిశోర్.

''పెళ్ళిపనులు..బాగా సాగుతున్నాయా'' గొంతు పెకలించుకుని అడిగాడు.

''ఓ..బ్రహ్మాండంగా జరుగుతున్నాయ్. ముహూర్తం యింకా వారం రోజులేగా వుందీ'' అతని కళ్ళలో భావాల్ని పరికిస్తూ అన్నది.

నిర్లిప్తంగా వుండాలని అతనెంత ప్రయత్నం చేస్తున్నాడో తరుణికర్థమయింది. చిన్నగా దగ్గి గొంతు సవరించుకుని అన్నాడతను


''ఆ కిడ్నాపర్లు ముహూర్తం మించిపోకుండా మిమ్మల్ని విడుదల చేయటం చాలా మంచిదయింది. మామయ్య వాళ్ళు డిమాండ్ చేసిన రాంసమ్ వాళ్ళ మొహానకొట్టి..చాలా.. చాలా..మంచిపని చేశారు'' అన్నాడు.

''అవునా?'' అన్నది తరుణి హేండ్‌బేగ్‌కున్న స్టోన్ బటన్‌ను తడుముతూ.

''కాదామరి..ఈ ముహూర్తం దాటితే యింకా మూణ్ణెల్లవరకూ ముహూర్తాలే లేవట గదా?''

## ఎక్కడైతే ఏంటి?

**తెలుగులో అంతగా పాపులర్ కాలేకపోయిన కీర్తిచావ్లా తమిళనాట ఇప్పుడు బిజీ తారగా రాణిస్తోంది. 'గ్లామరస్' పాత్రల్ని సైతం ఈజీగా చేయగలిగే కీర్తి తనకి కోలీవుడ్‌లో లభిస్తున్న ఆదరణకి ఆనందంగా వుందిట. ఎక్కడ అవకాశాలు అక్కడ వాటిని సద్వినియోగం చేసుకుంటూ వుండడంలో తప్పేంటి? తెలుగులో కూడా మంచి ఆఫర్లు వస్తే ఇక్కడా నటిస్తాను అని పలుకుతోంది ఈ సోయగాల సుందరి.**



''అహ..అప్పుడేమయ్యేది?'' బుగ్గమీద చెయ్యేసుకుని కవ్విస్తున్నట్లుగా అడిగింది.

''ప్రస్తుతానికి పెళ్ళి ఆగిపోయి వుండేది గదా. అప్పుడు అత్తయ్యా, మావయ్యా ఎంత మనస్తాపానికి గురయ్యేవాళ్ళు!'' తర తర లాడాడు కిశోర్.

''వాళ్ళ మనస్తాపం విషయం తప్ప ఇరవై ఎనిమిదేళ్ళ నీ బుర్రలోకి మరే ఆలోచనా రాలేదా?'' కిశోర్ తలమీద చూపుడు వేలితో తడుతూ అన్నది. తల తడుముకున్నాడు కిశోర్.

''ఆ కిడ్నాపర్ల అడ్రసు తెలిసినట్లైతే వాళ్ళను ముక్కలుగా నరికిపారేసైనా మిమ్మల్ని విడిపించాలనీ ఎంతో ఆవేశపడ్డాను. వాళ్ళు మిమ్మల్ని ఎన్ని హింసలకు గురిచేస్తున్నారోనన్న ఆందోళనతో ఆ మూడు రోజులూ పిచ్చివాడిలా అయిపోయాను. మిమ్మల్ని మామయ్య తీసుకొచ్చేశారని తెలిసి తలమీదంచి కొండంత బరువు దిగిపోయినట్లు ఫీలయ్యాననుకో''

''అంతేగానీ వచ్చి నన్నొకసారి చూసిపోదామన్పించలేదన్నమాట!'' మొహం చిట్లించి నిష్ఠూరంగా అన్నది తరుణి. ''అవున్లే. మీ మామయ్యగారి ఆంక్షను అక్షరాలా అమలు చేసే అల్లుడివిగా నువ్వు!''

కిశోర్ అరచేతిలో రేఖల్ని చూసుకుంటూ మౌనంగా వుండిపోయాడు.

''వొట్టి పిచ్చిబావవు నువ్వు! ఛ్ఛ! అందుకనే నువ్వల్లుడిగా పనికిరావని కొట్టిపారేశారు మీ మామయ్యగారు''

తన మనసులో రేగిన వేదనను కప్పి పుచ్చుకోవటానికి పెదాల మీదికి పేలవమైన

నవ్వు తెచ్చుకున్నాడు కిశోర్.

''ఔనూ..నన్ను కిడ్నాపర్లు యింకా ఏమైనా చేసి వుంటారని అనిపించలేదా నీకు?''

''కిడ్నాపర్లు నిన్నేం చేయగలరు? నువ్వు ఝాన్సీ రాణివని తెలుసుగా నాకు'' నవ్వుతూ అన్నాడు. ''నిన్నేమైనా చేద్దామన్న తలుపు వాళ్ళలో మెదిలివుంటే ఈపాటికి వాళ్ళ డెడ్‌బాడీల ఫోటోలు పేపర్లో పడివుండేవి''

ఫకాలున నవ్వింది తరుణి. ఆమెతోపాటు తనూ నవ్వేశాడు కిశోర్.

''ఒకవేళ అలాంటి వుద్దేశ్యం వుండి వాళ్ళే సక్సెస్ అయ్యారనుకో అప్పుడు?'' అతని మొహంలోని భావాలను గమనిస్తూ అన్నది.

కిశోర్ మొహం ఒక్కసారిగా గంభీరంగా మారిపోయింది. ''అలాంటి అవకాశం లేదని చెప్తున్నాగా'' మొహం చిట్లించి తీవ్రంగా అన్నాడు.

''ఒకవేళ జరిగి వుంటే...''

తరుణి మాటల్ని మధ్యలోనే అందుకుని ''నిన్నిలా ప్రాణాలతో చూసి వుండేవాణ్ణి కాదు''

అనరాని మాట అన్నట్లు అంతలోనే నాలిక్కరుచుకున్నాడు కిశోర్.

తరుణి కళ్ళలో కోటికాంతులు మెరిశాయి.

చప్పున లేచి కిశోర్ భుజాల మీదుగా చిన్న పిల్లలా వాలిపోయి ''నామీద..నామీద నువ్వు వెలిబుచ్చిన అభిప్రాయానికి చాలా థాంక్స్ బావా'' అంటూ అతని నుదుటిని చుంబించింది.

ఉలిక్కిపడి తన భుజాల మీది ఆమె చేతుల్ని తప్పించాడు కిశోర్. ''ఏయ్ పిచ్చిపిల్లా? ఏవిటిది?'' ఆమెను యివతలకు లాగి కుర్చీలో కూర్చోబెడుతూ అన్నాడు.

తరుణి కళ్ళవెంట ధారాపాతంగా కారుతూన్న కన్నీటిని గమనించి ''తన్నీ? నువ్వు..నువ్వు ఏడుస్తున్నావా?'' విభ్రాంతిగా అడిగాడు.

చెంపల మీది కన్నీటిని చేత్తో తుడుచుకుంది తరుణి. ''ఇవి కన్నీళ్ళు కావు బావా. ఆనందభాష్పాలు'' అన్నది.

''ఏంటిది? ఎందుకింత ఎమోషనల్గా ఫీలవుతున్నావు?'' తరుణి మొహంలోకి చూస్తూ దీర్ఘంగా నిట్టూర్చాడు కిశోర్.

కిశోర్ మొహంలోకి తదేకంగా చూస్తూన్న తరుణి కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయింది.

హేండ్‌బేగ్ తెరిచి కర్చీఫ్ తీసుకుని ముఖం తుడుచుకుని ''బావా నిన్నొకటి అడుగుతాను. కాదనవుగదా?'' అన్నది. ఆమె కంఠం ఉద్వేగం వల్ల కాస్త వణికింది.

''ఏమిటో చెప్పు'' ఆమె వీపు నిమిరి వూరడించాలన్న తలపును బలవంతాన అణచిపెట్టి అడిగాడు.

''తీరా అడిగాక నువ్వు కాదంటే?'' సందేహంగా అన్నది.

''నువ్వు అడగటమూ, నేను కాదనటమూ ఎప్పుడైనా జరిగిందా?'' చిన్నగా నవ్వుతూ అన్నాడు.

చిన్నప్పట్నుంచీ తన కోసం చేసిన పనులన్నీ సినిమా రీలులా తిరిగాయి తరుణి బుర్రలో. చిటారు కొమ్మనున్న జాంపండును కోసివ్వటం, పక్క వాళ్ళెగరేసిన గాలిపటాన్ని పడగొట్టి యివ్వటం, నీళ్ళలో పడిపోయిన బంతిని ఈతకొడుతూ వెళ్ళి తెచ్చివ్వటం, ఒక్క పూటలో ఇంగ్లీషు డిబేట్‌కు ఎస్సే రాసివ్వటం..యిలాంటివి యింకా ఎన్నెన్నో...


''ఇప్పుడు కూడా కాదనటం జరగకూడదని మనసారా కోరుకుంటున్నాను'' తలదించుకుని నింపాదిగా అన్నది.

తరుణి ధోరణి అయోమయంగా అనిపించింది కిశోర్‌కి. వింతగా ఆమె వేపే చూస్తూ వుండిపోయాడు.

ఇంతలో కాలింగ్‌బెల్ మోగటంతో ''ఎవరో వచ్చినట్టున్నారు'' అంటూ లేచి వెళ్ళి తలుపు ఓరగా తెరిచి చూశాడు.

''డాక్టర్ పద్మనాభంగారున్నారాండీ?'' బయటి నుంచి అడిగారెవరో.

''పైనున్న టూనాట్ వన్‌లో వుంటారు'' అని చెప్పేసి చప్పున తలుపేసేశాడు కిశోర్.



వెనక్కి తిరిగి చూసి తరుణి తనవంకే కన్నార్పకుండా చూడటం గమనించి ''ఏంటలా చూస్తున్నావ్?'' అని అడిగాడు.

''బయట ఏదైనా పులి వచ్చిందా యేమిటి అంత బెదిరిపోతున్నావ్?'' ఎగతాళిగా నవ్వుతూ అడిగింది.

''బెదిరిపోవటం ఎందుకూ?'' వెర్రినవ్వొకటి నవ్వాడతను.

నవ్వుతూనే సీరియస్ అయిపోయింది తరుణి!

''ఇదేమిటి? ఇంతలోనే సీరియస్ అయిపోయావ్?'' వచ్చి కుర్చీలో కూర్చున్నాడు.

''నేను నిన్నో కోరిక కోరాలని వచ్చానని చెప్పానా?'' కుడిచేతి చూపుడు వేలు ఆడిస్తూ అన్నది.

''కోరికా? అదేంటి?'' అతని చూపుల్లో సంభ్రమం.

''ఆ ఫోజు చూడు! ఏం కోరకూడదా?'' కవ్విస్తున్నట్లు అడిగింది. బుంగమూతి పెట్టి.

''కోరచ్చు..కోరచ్చు...కానీ నీకు నేను తీర్చేంతటి కోరికేంటా అని!'' తడబాటును కప్పిపుచ్చుకుంటూ అన్నాడు.

''నువ్విలా ఎదురు ప్రశ్నలేస్తూంటే నేనసలు అడగనే అడగను'' మారాం చేస్తున్నట్లు కుర్చీలో కదులుతూ అన్నది.

''సరే..సరే'' నోటి మీద వేలేసుకుని చేతులు కట్టుకుని బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు.

''కళ్ళు మూసుకో మరి'' కమాండ్ చేస్తున్నట్లు అన్నది.

చేసేది లేక కళ్ళు గట్టిగా మూసుకున్నాడు కిశోర్.

రెండు నిముషాలు గడిచాయి.

''వన్..టూ..త్రీ..రెడీ! యిప్పుడు తెరిచెయ్ కళ్ళు!'' చప్పున కళ్ళు తెరిచాడు కిశోర్.

## నిర్మాతగా సంఘవి!

**తెలుగు, తమిళ, కన్నడ సినిమాల్లో నటించి గ్లామరస్ స్టార్‌గా ఓ వెలుగు వెలిగిన సంఘవి ఇటీవల కాలంలో తెరమరుగైంది. త్వరలోనే పెళ్లిచేసుకుని ఇల్లాలిగా సెటిల్ అవుదామనుకుంటున్నట్టు ఈ కన్నడ భామ- సొంతంగా సినిమా నిర్మించి నిర్మాతగా మారాలని కూడా ఆలోచిస్తున్నట్టు సినీ జనాలు చెబుతున్నారు. మరి ఆమె తీసే సినిమాలో హీరోయిన్‌గా ఆమె నటిస్తుందా లేదా అనేది వేచి చూడాలి!**

తనెదురుగా కన్పించిన దృశ్యం చూసి కొయ్య బారిపోయాడు!

ముందుకు చాచిన తరుణి రెండు చేతులలో వున్న పసుపుతాడుకు అర్ధరూపాయి కాసంత సైజులో మంగళ సూత్రాలు మెరిసిపోతూ వేలాడుతున్నాయి.

''ఇది..ఇదేవిటి తన్నీ?'' ఆర్చుకుపోతున్న గొంతును పెకలించుకుంటూ అడిగాడు.

''కనపట్టంలా? మంగళసూత్రాలు'' సీరియస్‌గా అన్నది.

''అవునూ..ఎ..ఎందుకూ..అని'' అయోమయంగా అన్నాడు.

''ఎందుకేవిటీ? నువ్వు నా మెడలో కట్టటానికి''

''నీ మెడలో..నేనా? నీకేవన్నా మతిపోయిందా?'' కిశోర్ గొంతునిండా అంతులేని కంగారు.

## ఏమిటో మరి!

**సెకండ్ హీరోయిన్ టైపు పాత్రలు వేయనుగాక వేయను అని చెబుతున్న సిమ్రాన్- తాజాగా బాలకృష్ణ హీరోగా నటిస్తున్న 'ఒక్క మగాడు' సినిమాలో ఒక హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె కాకుండా ఈ సినిమాలో అనుష్క, నిషా కొఠారి కూడా హీరోయిన్లు. టోటల్‌గా ముగ్గురు హీరోయిన్ల సినిమా అవుతుంది కదా! మరి సిమ్రాన్ మాటల్లోని అంతరార్థం ఏమిటో ఆలోచించాల్సిందే!**

''వరస చూస్తుంటే నీకే మతిపోయినట్లుంది. మాట్లాడకుండా కట్టు''

''నేను కట్టటమేంటి తన్నీ? వారం రోజుల్లో భువన్‌తో నీ పెళ్ళి జరగబోతోంది'' గుటకలు మింగుతూ అన్నాడు కిశోర్.

''ఆ సంగతి నాకూ తెలుసు. ఇప్పుడు నువ్విది నా మెడలో కట్టేస్తే మన పెళ్ళయిపోయినట్టే'' స్థిరంగా అన్నది తరుణి.

కిశోర్ ముఖమంతా కన్‌ఫ్యూజన్ పొంగు!

''ఏం కట్టవా..పరిస్థితులిలా తారుమారవకపోతే ఈపాటికి మనిద్దరికీ పెళ్ళి అయి వుండేదగా?''

కన్‌ఫ్యూజన్ నుంచి కొద్దిగా తేరుకున్న కిశోర్ ''అదంతా గతం తన్నీ. ఇప్పుడు..ఇంతవరకూ వచ్చాక..''

అతన్నిక మాట్లాడవద్దని చేయెత్తి వారించింది తరుణి.

''భువన్‌తో నా పెళ్లి మాటలు జరుగుతున్నప్పుడు నువ్వొస్తావేమోనని వేయి కళ్ళతో ఎదురు చూశాను. ఎంగేజ్‌మెంటు రోజున ఏ క్షణాన్నో నువ్వూడిపడి ఎంగేజ్‌మెంట్ ఆపేస్తావని ఎదనిండా ఆశని నింపుకుని వూపిరి బిగబట్టుకుని వేచి చూశాను. లగ్నపత్రిక నాడు నువ్వే మారువేషంలోనైనా వచ్చి నన్నెత్తుకు పోతావేమోనని క్షణం క్షణం ఎన్నెన్నో వూహలతో తేలిపోయాను. అంతులేని నిస్పృహలో కూరుకుపోయి కుమిలిపోయానే తప్ప నీ జాడే అంతులేదాయె...''

''తన్నీ!..'' ఆమెకేసి ఎప్పుడూ ఎరుగని కొత్త వ్యక్తిని చూసినట్లు చూశాడు కిశోర్.


''భువన్..భువన్ నాకంటే అన్ని విషయాల్లోనూ గొప్పవాడు! నువ్వెక్కడైనా సుఖసంతోషాలతో వుంటే అదే చాలుననుకుని నా మనసును...''

''చంపుకున్నావు! అవునా?'' అతని మాటల్ని మధ్యలోనే అందుకుని అన్నది తరుణి.

తన కళ్ళలోంచి వూరిన కన్నీటిని తరుణి కళ్ళబడకుండా తల అటు వేపు తిప్పుకున్నాడు కిశోర్.

''ఏడ్చేమగాళ్ళని ఎవరూ లైక్ చేయరు బావా. ముందు నేను చెప్పిన పని చేస్తావా? లేదా?'' నిలదీస్తున్నట్లు అన్నది తరుణి.

కుర్చీలో యిబ్బందిగా కదిలి తల



వెనక్కి వాల్చి జారపడ్డాడతను.

''ప్చ్! నీకిష్టం లేదన్నమాట!'' దీర్ఘంగా నిట్టూర్చి అన్నది తరుణి. ''అయితే దీన్నే ఉరి తాడు చేసుకుని ప్రాణాలు తీసేసుకుంటాను. నా పీడ నీకు వదిలిపోతుంది''

పసుపు తాడును మెడచుట్టూ రెండు వరసలు చుట్టి బిగించుకోబోతూండగా-

''తన్నీ! ఏంటి నువ్వు చేస్తూన్న పని?'' కుర్చీలోంచి గబుక్కున లేచి ఆమె రెండు చేతుల్నీ కదలకుండా గట్టిగా పట్టుకున్నాడు కిశోర్.

''అయితే కట్టెయ్యి మరి'' పసుపుతాడున్ను ఒడుపుగా అతని చేతుల్లోకి మార్చింది.

ఆవేదన, ఆందోళన, ఆరాటం, ఉద్వేగం ఒంట్లోని నరాలన్నిటినీ వణికిస్తూండగా కంపిస్తూన్న చేతులతో తరుణి మెడమీద రెండు ముళ్ళు వేశాడు కిశోర్.

''ఊ..మూడోది కూడా వేసెయ్!'' ఆర్డరు వేస్తున్నట్లు అన్నది తరుణి.

చేసేది లేక బిగిసిపోతున్న వేళ్ళను బలవంతాన స్వాధీనంలోకి తెచ్చుకుని, మూడో ముడి కూడా వేసి నిట్టూరుస్తూ రెండడుగులు వెనక్కి వేసి కుర్చీలో కూలబడి కళ్ళు మూసుకున్నాడు.

అతని నుదుటి మీద పొటమరించిన చెమట బిందువులు కనుబొమల మీదుగా కంటిరెప్పల మీదకు జారుతూండటం చూసి నిశ్శబ్దంగా నవ్వుకుంది తరుణి.

''తాళి కట్టిన చెట్టంత భార్యను ఎదుట వుండగా ఆ నీరుగారిపోవటమేంటి బావా. నన్ను అక్కున చేర్చుకుని ఒక స్వీట్ కిస్ యిస్తే నీ సొమ్మేం పోయిందీ'' పెదవుల మధ్య చూపుడు వేలుంచి మునిపంటితో నొక్కి పెడుతూ అన్నది కొంటెగా.

కళ్ళు విప్పి బిక్కుబిక్కుమంటూ తల తిప్పి తరుణి వేపు చూశాడు కిశోర్.

''ప్చ్..లాభం లేదు. నీ మూడ్ మరీ అధ్వాన్నంగా వుంది. నాకో పరీక్ష వుంది. దానికి ఎటెండ్ అవ్వాలీ రాత్రికి'' కుర్చీలోంచి లేస్తూ అన్నది.

'రాత్రికి పరీక్షేమిటీ?' మనసులో అనుకుంటూ కళ్ళు చిట్లించిన కిశోర్ నుదుటి మీద ఒక ముద్దు ముద్రించి చకచకా వెళ్ళి తలుపు తీసి గుమ్మందాటుతూ ''బై బావా!'' అని చెయ్యూపుతూ ముందుకడుగువేసింది.

మతిలేని వాడిలా తెరిచివున్న గుమ్మంకేసి చూస్తూ అలా ఎంతోసేపు కూర్చుండిపోయాడు కిశోర్.

అతని మనసులో ఒకటే ఆలోచన సుళ్ళు తిరగసాగింది.

'రాత్రికి పరీక్ష అన్నదేవిటి పిచ్చిపిల్ల!

ఏమిటీ?... ఏమిటీ?...'

★ ★ ★

అరగంట నుంచీ తనకు స్పృహ లేనట్లు నటిస్తూన్న తరుణి మెల్లగా కళ్ళు తెరిచింది.

కళ్ళు తెరవగానే ఎదురుగా వున్న తల్లీ తండ్రీ చేటంత మొహాలతో చిరునవ్వు నవ్వారు.

''ఎలా వుంది తరుణీ నీకిప్పుడు?'' తల దగ్గర నిల్చుని వున్న భువన్ ప్రశ్న విని తలెత్తి చూసింది.

''టెస్ట్.. టెస్ట్ అయినట్టేనా భువన్? నేను నూరుపాళ్ళూ కన్యనే అని నిర్ధారణ అయిందా?''

భువన్‌తోపాటు తల్లిదండ్రులిద్దరూ దెబ్బతిన్నట్లు ఆమె మొహంలోకి చూశారు.

దిగ్గున లేచి కూర్చుని ''నాకు వర్జినిటీ టెస్టు చేయించారుగా. మీ డౌట్లు క్లియర్ అయినట్టేనా?''

దిగ్భ్రాంతి నుంచి ముందు తేరుకున్న తల్లి ''నీకు నీకు తెలుసా అమ్మా?'' అన్నది కంపిస్తూన్న కంఠంతో.

''ముందు జాగ్రత్తగా నువ్విచ్చిన క్లోరోఫాం డోస్ నేను పీల్చకుండా జాగ్రత్తపడ్డానమ్మా. గోముఖ వ్యాఘ్రాల్లా నటించిన మీకు పోటీగా ప్రతి నటన సాగించి చేదునిజాన్ని తెలుసుకున్నాను!''

తల్లీ, తండ్రి, భువన్ ఒకరివంక ఒకరు బిక్కమొహాలతో చూసుకుంటూ వుండిపోయారు.

''కూతుర్ని కోటీశ్వరుల యింటి కోడల్ని చేయాలన్న మీ తపన ఎంతకు దిగజార్చి పారేసిందమ్మా మిమ్మల్ని? మూడు రోజులు కనుమరుగైతే ముప్పేదో జరిగిందని టెస్టులు చేయించి నా పవిత్రతను కాబోయే వరుడికి స్పష్టం చేయాలనుకున్న మీరు నా దృష్టిలో హీనస్థితికి జారిపోయారు''

తల్లీ, తండ్రీ రెండు అరచేతులతోనూ మొహాలు కప్పుకుని మౌనంగా విలపించసాగారు.

పాంటు జేబులో రెండు చేతులూ పెట్టుకుని విలాసంగా నిల్చునివున్న భువన్ తరుణి మాటలు విని మొహమంతా పాలిపోగా అక్కణ్నించి వెళ్ళిపోవటానికి వెనుదిరిగాడు.

''భువన్‌గారూ! ఆగండి!'' గర్జించినట్లు అన్నది తరుణి.


అతను ఆగిపోయి రెండడుగులు వెనక్కి వేసి వెనుదిరిగాడు.

''ఈ పెళ్ళి యిక జరగదు. మీరు మరో మంచి పతివ్రతను చూసుకుని టెస్టులన్నీ చేయించి ఆవిణ్ణే కట్టుకోండి'' ఆవేశంగా అన్నది.

''యూ.. బ్రూట్!'' పిడికిళ్ళు బిగించి విపరీతమైన కోపంతో వూగిపోతూ అన్నాడు భువన్.

పక పకా నవ్వింది తరుణి.

''అవున్లెండి. పచ్చకామెర్లవాడికి లోకమంతా పచ్చగానే కన్పిస్తుందట!'' అన్నది వెటకారంగా.



''నా సంగతి తేలీదు నీకు.. ఈ పెళ్ళి జరక్కపోతే నీ అంతు చూస్తాను'' కసిగా అన్నాడు.

''ఆహా! అలాగేం? నా పెళ్ళి జరిగిపోయిందిగా మరి'' జాకెట్ లోపల క్లిప్‌తో బిగించిన మంగళసూత్రాలను పైకి తీసి పట్టుకుంది తరుణి.

చలనం లేకుండా పోతవిగ్రహాల్లా నోరు తెరిచి వుండిపోయారు భువన్, తరుణి తల్లిదండ్రులు!

''ఇన్ని టెస్టులూ చేయించుకుని నిన్ను కట్టుకునే బదులు ఏ టెస్టూ అడగని మా బావ చేత కోరి మరీ ఈ తాళి కట్టించుకున్నాను. అతని మీద ఈగ వాలినా ఈ తరుణి మిమ్మల్నే అనుమానిస్తుందనీ, ఆ అనుమానం మిమ్మల్ని చాలా చాలా యిబ్బందులకు గురిచేస్తుందనీ గుర్తుంచుకోండి'' తర్జనితో బెదిరిస్తూ స్థిరంగా అన్నది.

భువన్ కళ్ళనిండా నిష్ఠూరంతో తరుణి తల్లిదండ్రుల్ని నిలువునా దహించేట్లు చూశాడు.

వాళ్ళు వెర్రి చూపులు చూస్తూండిపోయారు.

''ఛీ.. ఛీ...'' చీత్కరిస్తూ వెళ్ళిపోయాడు భువన్.

అప్పుడు నింపాదిగా మంచమ్మీంచి దిగింది తరుణి.

తల్లిదండ్రుల మొహాల్లోకి పరికించి చూస్తూ ''నేనిక బావ దగ్గరకెళ్ళిపోతాను. ఇక నా పెళ్ళి ఆలోచన డ్రాప్ చేసుకోండి'' అన్నది నిశ్చలంగా.

''అమ్మా.. తరుణీ!'' వాళ్ళిద్దరూ ఒకేసారి అన్నారు గద్గద కంఠాలతో.

ఆ తర్వాత ఏమనాలో తోచక బావురుమన్నారు.

★ ★ ★

తరుణి పెళ్ళి కిశోర్‌తో సరిగ్గా పెద్దలు నిర్ణయించిన ముహూర్తానికే జరిగిపోయింది.

భువన్ కుటుంబం తమ పరువు నిలుపుకోవటానికి ''పెళ్ళికి ముందు ఎవరో ఎత్తుకెళ్ళి విడిచిపెట్టిన ఆ పిల్లను మేమెందుకు చేసుకుంటాం? వద్దు పొమ్మంటే చేతిలో వున్న మేనల్లుడికిచ్చి కట్టబెట్టేసినట్టున్నారు'' అని చెప్పసాగారు ప్రతి ఒక్కరితో. మరోవారం రోజులు గడిచాక లండన్ నుంచి లతిక ఫోన్ అందుకుంది తరుణి.

''హలో! తరుణీ! మన ఆపరేషన్ సక్సెసేనా?'' అని అడిగింది ఆత్రంగా.

''ఇన్నాళ్ళకా ఫోన్ చేయటం? నీ ఫోన్ కోసం ఎంతగా ఎదురుచూస్తున్నానో తెలుసా?'' నిష్ఠూరంగా అన్నది తరుణి.

## రంభాహో...!

**మెగాస్టార్ చిరంజీవి సరసన నటించి డాన్స్ చేసిన రంభ ఆయన తమ్ముడు పవన్ కల్యాణ్‌తో కూడా ఐటమ్ నంబర్‌లో డాన్స్ చేసింది. ఇప్పుడు ఆ కుటుంబంలోని మరో హీరో అల్లు అర్జున్‌తో కూడా స్టెప్పులేస్తోంది భామ. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటిస్తున్న 'దేశముదురు' సినిమా కోసం ఓ ఐటమ్ డాన్స్ చేస్తోంది రంభ. సంక్రాంతి కానుకగా వస్తున్న ఈ సినిమాలో ఈ పాట ఓ స్పెషల్ ఎట్రాక్షన్!**

''ఏం చేయనే తల్లీ? తీరా నేను వెళ్ళేటప్పటికి గోవర్ధన్ వూళ్ళో లేడు. ఏదో అత్యవసర ప్రాజెక్టు మీద జపాన్ వెళ్ళాడట. ఈ సంగతంతా చూసుకోమని విల్సన్ అనే ఫ్రెండ్‌కి చెప్పి వెళ్ళాడట. అతనో బ్రహ్మచారి. పాపం! ఆడపిల్లకంటే ఒద్దికగా మెలగుతూ యూనివర్సిటీ పని దగ్గర్నుంచీ వంట వరకూ అన్నీ తనే చేసి పెడ్తూంటే ఆ మొహమాటపు ఒత్తిడిలో నీ ఫోన్ సంగతే మరిచిపోయాననుకో. గోవర్ధన్ నిన్ననే వచ్చాడు. రాగానే ఆ ఋష్యశృంగుడికి థాంక్స్ చెప్పి మా ఫ్లాట్‌లోకి వచ్చేశాం. వచ్చినప్పట్నించీ చచ్చే చాకిరీ! సరేగానీ నేనడిగిన దానికి సమాధానం చెప్పవేం?''

''నీ కోఆపరేషన్‌కి మెనీ మెనీ థాంక్స్ లతికా. నేనిప్పుడు మిసెస్ కిశోర్‌ని'' సంబరంగా అన్నది.

''కంగ్రాట్స్! మీ నాన్నగారిచ్చిన రాన్సమ్ అమౌంట్‌ని రాంసింగ్ నాకే అప్పజెప్పాడు. బీరువాలో భద్రంగా వుంచాను. ఫీలుమూసి పంపిస్తా. మీ కొత్తకాపురానికి కావల్సినవన్నీ కొనేసుకోండి''

ఆ తర్వాత వాళ్ళిద్దరూ ఎన్నో విషయాలు ఉల్లాసంగా మాట్లాడుకున్నారు.

☆